సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు 8



26,146 కానిస్టేబుల్ పోస్టులు




General English

SI of Police (Main)Exam

## ప్రాచీన భారతదేశ చరిత్ర

# చదవాల్సిన పద్ధతి మారాలి




ఎకానమి



జాగ్రఫీ



కరెంట్ అఫైర్స్

# పోటీ పరీక్షల ప్రత్యేకం

# ప్రాచీన భారతదేశ చరిత్ర: చదవాల్సిన పద్ధతి మారాలి

**కొన్ని పరీక్షల్లో ప్రాచీన భారతచరిత్రను చరిత్ర పూర్వయుగం నుండి చదవాలి. ఉదాహరణకు సివిల్స్, స్టేట్ ఎస్సి పరీక్షలకు మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకు పరిక్షలకు కూడా! అయితే ఎ.పి.పి.ఎస్సీ పరీక్షలను సింధూ నాగరికత నుండి చదివితే సరిపోతుంది. ఉద్యోగాలు సాధించిన వారు ఎవరైనా సింధూ నాగరికతను చదివిన వారే, మరియు అడిగిన ప్రశ్నలకు జవాబులు గుర్తించిన వారే.**

ఇప్పుడు మనం సింధూ నాగరికతను ఎ.పి.పి.ఎస్సీ.కి సంబంధించి ఎలా చదవాలో తెలుసుకుందాం. సాధారణంగా సింధూ నాగరికత స్థలాలు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌తో పాటు దక్షిణాదిన మహారాష్ట్రలోని డైమాబాద్ వరకు విస్తరించి ఉన్నాయి. ఈ స్థలాలలో అప్పటి మానవుడు అనుసరించిన జీవన విధానము, వాడిన పనిముట్లు, ఆయుధాలు గురించి బాగా తెలుసు కోండి. ఫలానా స్థలంలో దొరికిన వస్తువులు ఏవనో, ఫలానా స్థలాన్ని ఎప్పుడు తవ్వకాల ద్వారా ఆవిష్కరించారు? అనేవి అడుగుతున్న ప్రశ్నలు. ఇంకా సింధూ నాగరికతకు చెందిన పట్టణ నిర్మాణం మరియు దాని లక్షణాలు కూడా మీ ప్రిపరేషన్‌లో ముఖ్యం.

సింధూ నాగరికతను దాటుకొని ప్రిపరేషన్ ప్రారంభించిన మన కళ్ళకు ఆర్యులు అనే టాపిక్ కనపడు తుంది. ఈ ఆర్యులు రెండు రకాలు. తొలివేద ఆర్యులు మరియు మలివేద ఆర్యులు. వీరిద్దరి గురించి వారిమధ్య భేదాల గురించి గొప్పగా తెలియనప్పటికినీ, ముఖ్యంగా ఆర్యుల సాహిత్యం గురించి బాగా చదవాలి. వేదాలు, ఉపవేదాలు, వేదాంగాలు, సంహితలు, బ్రహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, సంస్కారాలు, ఆశ్రమాలు... ఇవన్నీ చదవాలి. వీటినుండే ఎక్కువగా ఆర్యుల విభాగంలో ప్రశ్నలు వస్తాయి. తొలివేద కాలం, మలివేదకాలపు ఆర్యుల సామాజిక ఆర్ధిక పరిస్థితులు గురించి తెలుసుకుంటే చాలును. ఖచ్చితంగా తెలుసుకోవాలి.

ఆర్యుల టాపిక్ అనంతరం మనం 16 మహాజనపదాల వైపు ప్రిపరేషన్ చేయాలి. ఆర్యుల కాలపు చివరి రోజుల్లో ఇండియాలో జనపదాలు పుట్టాయి. అవే కురు మరియు పాంచాల. ఇలా మొదలయినవి మొత్తం 16 రాజ్యాలున్నాయి. ఈ 16 రాజ్యాలలో ఏ రాజ్యానికదే ప్రత్యేకత. అయితే ఎ.పి.పి.ఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో 16 జనపదాల గురించి ఉన్నట్లుగా కనపడదు. కానీ 16 మహాజనపదాలు, వాటి రాజధానులు ఒకసారి గుర్తు పెట్టుకోండి.

ఇదే సమయంలో మనం చదవాల్సినవి జైన బౌద్ధ మతాలు. చిన్నప్పటినుండి జైనం, బౌద్ధం... ఇవి రెండూ మనం గట్టిగానే చదివాం. కానీ ప్రస్తుతం నోటిఫికేషన్ వస్తుందా? రాదా? అనే కన్ఫ్యూజన్‌లో పడి మరచి పోయాం. బుద్దుడు అసలు పేరేది? వర్ధమానుడికి ఏ చెట్టు కింద జ్ఞానోదయం అయింది, ఇవి కాదు చదవాల్సినవి. ఇవి అందరూ చదువుతారు కానీ జైన-బౌద్ధమతాలలో చదవాల్సినవి ఏమిటో తెలుసుకుందాం రండి.

**జైనం :**

ఎ) శరీరం, ఆత్మ ఈ రెండు ఒకటి కాదు, వేరువేరు. ఆత్మ అనేది పిట్ట. శరీరం అనేది చెట్టు. ఆత్మ చెట్టు అనే శరీరం నుండి పిట్ట ఏ క్షణం అయినా ఎగిరిపోవచ్చు.

(బి) ఈ విశ్వం స్థిరం, శాస్వతం. అనేక కర్మలతో విశ్వం నిండి ఉంటుంది.

(సి) హింస అనగా ఇతరులను గాయపరచడం కాదు. ఇతర జంతువులను చంపి తినడం కాదు. జైనంలో అహింస అంటే మాటల ద్వారా, చేతల ద్వారా, చూపుల ద్వారా ఇతరులను హింసించరాదు. అసలు మనిషి మెదడులోనే హింస అనే ఆలోచన రావద్దు. కనుకనే శాఖాహారానికి అత్యున్నతంగా ప్రాధాన్యం ఇవ్వాలి.

(డి) గత జన్మలో చేసిన పాపపుణ్య కర్మఫలాలను బట్టి ఈ జన్మలో ఏవర్ణం లేదా కులంలో పుట్టాలో నిర్ణీతమవుతుంది.

(ఇ) ఆత్మరక్షణ విషయం వచ్చేటప్పటికి హింసను సమర్ధిస్తోంది జైనం. యుద్ధంలో శత్రువులను చంపే సైనికుడు చట్టబద్ధమయిన విధినే నిర్వహిస్తున్నాడని, తమ రక్షణ కొరకు సైనికశక్తిని ఉపయోగించడంలో తప్పు లేదని చెపుతున్న జైనం, హిందూ మతంతో ఏకీభవిస్తుంది.

**బౌద్ధం :**

(ఎ) భగవంతుడితో నిమిత్తం లేదు.


(బి) కర్మ సిద్ధాంతంపై ప్రపంచం నడుస్తుంది.


(సి) ఆత్మపై అస్సలు విశ్వాసం లేదు.

(డి) పునర్జన్మ పై బుద్ధుడు మౌనం వహించాడు.

(ఇ) జీవహింస వద్దు (ఎఫ్) కుల, వర్ణ వ్యవస్థలకి వ్యతిరేకం.

(జి) భగవంతుడు అనేవాడు లేదు, ఆత్మ లేదు. (హెచ్) అష్టాంగమార్గం (సరైన ఆలోచన, ధ్యానం, వాక్కు, క్రియ, జీవనం, శ్రమ,నిశ్చయం, దృష్టి) వీటిని అనుసరించగలిగితే ముందు మనిషిలో అజ్ఞానం తొలగుతుంది. తద్వారా పునర్జన్మపై ఆశ చచ్చిపోతుంది.






పునర్జన్మ నాశనం అవుతుంది. కనుక పునర్జన్మ రహితమైన మోక్షమే నిర్యాణం.

జైనానికి, బౌద్ధానికి చెంది ఇలాంటివి, అవును, ఇలాంటివే చదవాలి. ఇప్పుడున్న పోటీ పరీక్షలకి సంబంధించి ఇలాంటివే అడుగుతున్నారు. ఇలా చదవాలన్న వ్యూహంను మార్చుకోవాలి.

ఇక ప్రాచీన భారతదేశ చరిత్రలో మనకు మౌర్య సామ్రాజ్యం వంతు వస్తుంది. మొట్టమొదటి చారిత్రక సామ్రాజ్యం మౌర్య సామ్రాజ్యం. మొట్టమొదటి చారిత్రాత్మక రాజు చంద్రగుప్త మౌర్యుడు. మౌర్య సామ్రాజ్యం లో ముఖ్యంగా మీరు చదవవలసినవి మెగస్తనీస్, కౌటిల్యుడు మౌర్య సామ్రాజ్యం గురించి ఏమన్నారు? మౌర్యుల సామాజిక, ఆర్ధిక, మత, సైనిక, సాంస్కృతిక పరిస్థితుల గురించి మెగస్తనీస్, కౌటిల్యుడులు ఇచ్చిన స్టేట్‌మెంటులు గురించి బాగా బాగా గమనించండి. మిగిలినవి కూడా చదవాలి.

మౌర్యుల తరువాత శుంగులు, కణ్వులు చదవాలా? వద్దా? అనేది మన ఉద్యోగార్థుల్లో ఉన్న ప్రశ్న. యస్. గ్రూప్-2కి అయితే శుంగులు, కణ్వులు అని ఎక్కడా మెన్షన్ చేయలేదు. గుప్తులు అన్న పాఠ్యాంశం పేర్కొన్నారు.

ఇక గుప్తులకి వచ్చేటప్పటికి స్వర్ణయుగానికి కారణమయిన కాంకాలను చదవాలి. మీకొక విచిత్రం చెప్పనా? సాధారణంగా మతం బలంగా ఉన్నచోట సైన్స్ ఉండదు. సైన్స్ బలంగా ఉన్నచోట మతం ఉండదు. కానీ గుప్తుల కాలాన్ని ఒకసారి పరిశీలించండి.. వైష్ణవమతం, విష్ణువుకి దశావతారాలు వచ్చింది, విష్ణువుకి పురాణ హీరో స్థాయిని కల్పించినది గుప్తులు. ఇదే పరిస్థితిలో గుప్తుల కాలంలో సైన్స్ అభివృద్ధి ఆకాశాన్నంటింది. నిజంగా ఆకాశాన్నంటింది. ఆకాశంలో పట్టపగలు నక్షత్రాలుంటాయని, అవి సూరీడు యొక్క వికిరణ శక్తి వల్ల పగలు కనపడవని చెప్పిన ఆర్యభట్టు, మొట్టమొదటి ఆయుర్వేద పితామహుడు చరకుడు, మొట్టమొదటి వైద్యుడు ధన్వంతరి, మొట్టమొదటగా శస్త్రచికిత్స చేసిన శుశ్రుతుడు, పక్షులకి, జంతువులకి వైద్యం అందించిన పలకావ్యుడు, ఖగోళాన్ని ఒడిసి పట్టిన వరాహమిహిర, గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని చెప్పిన బ్రహ్మగుప్తుడు... ఇలా శాస్త్ర సాంకేతికత గుప్తుల కాలంలో వెల్లివిరిసినది. రెండో చంద్రగుప్తుడు ఉజ్జయినిలో నాటిన ఇనుపస్థంభం, ముస్లిం పాలకులచే ఢిల్లీకి తరలించబడి మెహరౌలీ ఐరన్ పిల్లర్ అయింది. ఇది నేటికీ తుప్పు పట్టలేదు. నిజానికి ఇనుము తుప్పు పట్టటం రసాయన చర్య. మంచు కరగడం భౌతిక చర్య. ఇవి రెండూ సహజం. కానీ గుప్తుల కాలంలో తయారయిన మెహరౌలీ ఐరన్ పిల్లర్ నేటికీ తుప్పు పట్టలేదు. గుప్తులలో ప్రధానంగా ఇలాంటివి చదవాలి. ఇంకా భూస్వామ్య వ్యవస్త, సతి సిస్టం, బంగారు నాణేలు ఇలా గుప్తుల కాలానికి అనేక కొలబద్ధలు.

గుప్తుల చివరలో మనకు వర్దన వంశం వస్తుంది. హర్షవర్ధన టాపిక్ అమూల్యం. హర్షుడి కథ మనకు సినిమా కథను తలపిస్తుంది. సినిమా కూడా తీయవచ్చు. హర్షుడి స్టోరీ మొత్తంగా తన తల్లి, తండ్రి, మామ, మామ కుమారుడు, బావ, చెల్లి, స్నేహితుడు, శత్రువులు.. ఇలా వీరందరిపై ఆధారపడి ఈ పాఠం నడుస్తుంది. హర్షుడి కాలంలో యువాన్ ఛాంగ్, అదేనండి హుయాత్సాంగ్ గురించి మరియు మహామంత్రి పరిషత్, మహామోక్ష పరిషత్‌ల గురించి చదవాలి. అలానే హర్షుడి రచనలు, మరియు శాసనాలు కూడా చదువుకోవాలి. రెండో పులకేశితో యుద్ధం చదవాలి. అదేనండి నర్మదానదీ తీర యుద్ధం. ఈ యుద్ధం అర్ధం కావాలంటే పులకేశి యొక్క వంశం బాదామి చాళుక్యుల గురించి కొంతలో కొంత అవగాహన కూడా ఉండి తీరాలి. ఇలా ప్రాచీన భారతదేశ చరిత్ర చదివేటపుడు మీ వ్యూహతను మార్చిమార్చి చదవాలి. ఎందుకంటే ఇపుడు పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడిగే తీరుతెన్నులు పూర్తిగా మారిపోయాయి.

### ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. యముడితో పోరాడే నచికేతుడి కథ కల ఉపనిషత్ ఏది?**
1. కఠోపనిషత్ 2. కేనోపనిషత్
3. బృహదారణ్యకోపనిషత్ 4. తైత్తరీయ ఉపనిషత్

**2. గ్రీకుల చేత హైపోసిస్‌గా పిలువబడిన నది ఏది?**
1. రావి 2. బియాస్ 3. సట్లేజ్ 4. జీలం

**3. ఆర్యుల కాలంలో ఒక ఆయుధమయిన పద్మ అనగా ఏమి?**
1. కత్తి 2. బడిత 3. కవచం 4. వింటినారి

**4. ఆర్యుల జన్మస్థానం భారతదేశమే అన్నది ఎవరు?**
1. కె.ఎమ్. మున్ని 2. పెంకా
3. బ్రాడ్‌స్టిన్ 4. తిలక్

**5. భోగజ్‌కోయి శాసనం ఏ రెండు భాషలకు దగ్గరగా ఉన్నది?**
1. హిటైట్-పర్షియా 2. హిటైట్-సంస్కృతం
3. సంస్కృతం-హిందీ 4. ఆఫ్ఘనీ-ఉర్దూ

**6. రాముడూ-సీత సమేతంగా లక్ష్మణుడితో కలిసి ఆంధ్రాలోని గోదావరీ నదీ వద్దనున్న పంచవటిని దర్శిం చాడు. ఈ బృందానికి ఆహ్వానం పలికిన ఋషి ఎవరు?**
1. విశ్వామిత్ర 2. అగస్త్యుడు
3. వశిష్టుడు 4. హువిష్క

**7. ఆర్యుల కాలంనాటి ఉష్ణీష్టం అనగా?**
1. కడియం 2. ఉత్తరీయం
3. కండువా 4. తలపాగా

**8. ఆర్యుల గురించి రుగ్వేదిక్ ఇండియా పుస్తకాన్ని రచించింది ఎవరు?**
1. తిలక్ 2. ఎ.సి.దాస్ 3. వారెన్ 4. మున్ని

**9. ఆర్య అనే పదం ఐరేయన్ అనే ఏ భాషా పదానికి చెందినది?**
1. గ్రీకు 2. సంస్కృతం
3. సింధు 4. పర్షియా

**10. ప్రాచీన ప్రపంచ నాగరికతలలో చక్రాన్ని తొలిగా తయారు చేసిన నాగరికత?**
1. అక్కాడియా 2. అమొరైట్
3. బాబిలోనియా 4. సుమేరియా

**11. మాత్రా ప్రయోగం చేసి కన్యను తల్లిగా మార్చి వివాహం చేసుకునే పద్ధతిని ఏమని పిలుస్తారు?**
1. రాక్షస వివాహం 2. ఆర్ష వివాహం
3. పైశాచ వివాహం 4. అసుర వివాహం

**12. రుగ్వేదంలో ఎక్కువభాగం రుక్కులను(103) రచించిన ఋషి?**
1. అగస్త్యుడు 2. వశిష్టుడు
3. విశ్వామిత్ర 4. భరద్వాజ

**జవాబులు:**

**1. 1 2. 4 3.3 4.1**
**5. 2 6.2 7. 4 8.2**
**9.4 10.4 11.3 12.2**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# GENERAL ENGLISH for All Competitive Exams

# TS SI of Police(Mains)Exam

(Continued fromlast week)

**21.Fill in the blank with suitable preposition :The meeting will be held ............. 2 PM and 4 PM**

1. between 2. at 3. in 4. from

**22.Choose the correct alternative of suitable prepositions to make them meaningful sentences.**

i. We live within a mile ............... the school.

ii. He recovered ...................... his illness quickly.

iii. We swam deep ................... the sea to the coral beds.

iv. I want to improve .................... my last exam results.

1. (i) - of; (ii) - from; (iii) - beneath; (iv) - on.

2. (i) - from; (ii) - on; (iii) - beneath; (iv) - of.

3. (i) - beneath; (ii) - on; (iii) - of; (iv) - from.

4. (i) - of; (ii) - on; (iii) - beneath; (iv) - from.

**23.Fill in the blanks with suitable alternative to make it a meaningful sentence.**

**'By the time we get there, Jaya .......................**

1. will have left 2. has left

3. had left 4. left.

**24.Fill in the blank with the correct prepositions.**

I am tired ..................... doing the same thing over and over again.

1. of 2. from 3. in 4. at

**25.Choose the correct option to fill in the blank :**

Robert is ................... European.

1. one 2. a 3. an 4. the

**26.Fill in the blanks with the correct prepositions :**

This part ..................... the building is powered ................. solar energy.

1. for, with 2. off, by

3. at, of 4. of, by

**27.Fill in the blanks with the correct articles : ...................... kinetic theory explains this property by saying that there are no fixed positions for .............. molecules.**

1. A, an 2. The, an

3. An, the 4. The, the

**రచనలకు ఆహ్వానం**

ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ , ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna 71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

**28.Fill in the blanks with appropriate verb forms :**

**I have never ................. pizza. I don't know what food it is.**

1. eat 2. be eaten

3. ate 4. eaten.

**29.Which of the following sentences is an ungrammatical one with reference to concord?**

1. That Rs. 1,00,000 were an inheritance from my father.

2. Part of the walls are to be painted.

3. A number of board members were absent yesterday.

4. One of the pens is missing from desk.

**30.Which of the following statements has an error with concord?**

1. The boy standing near the corner is a hockey player.

2. Hundred kilograms is a lot a weight.

3. Playing cricket is compulsory in our school.

4. Neither of the combatants were able to win a decisive victory.

**31.Choose grammatically correct sentece from the options given below :**

1. The ship was wrecked, and every man, woman and child have drowned.

2. The ship was wrecked, and every man, woman and child are drowned.

3. The ship was wrecked, and every man, woman and child is drowned.

4. The ship was wrecked, and every man, woman and child was drowned.

**32.Choose grammatically correct sentence from the options given below :**

1. My uncle and guardian want me to study medicine.

2. My uncle and guardian wants me to study medicine.

3. My uncle and guardian have wanted me to study medicine.

4. My uncle and guardian are wanting me to study medicine.

**33.Fill in the blanks with appropriate verb forms in the following sentence :**

I .......................... already ................ Venkatesh before he came to Hyderabad.

1. have, met 2. had, met

3. am meeting 4. has, met

**34.Fill in the blanks with suitable alternative to make it a meaningful sentence.**

**"Sam was a wonderful guitarist. He ................ ever since he was a teenager.**

1. has been play 2. had been playing

3. had played 4. has played.

**35.In the following question, there are six sentences marked S1, S6, P,Q,R,S. The positions of S1 and S6 are fixed. You are required to choose one of the four alternatives which would be the most logical sequence of the sentences in the paragraph :**

S1 : Most people tend to become anxious or nervous before doing something important in public.

(P) The same approach is true for successful speakers.

(Q) However, we must know that only those people who know how to transform their nervousness into excitement or enthusiasm become successful.

(R) For instance, athletes are nervous before a big game. Politicians are nervous to stand in front of a huge gathering.

S6 : Hence, becoming nervous before a speech or presentation is natural, normal and sometimes even desirable.

1. RSQP 2. SRPQ

3. PQRS 4. QRSP

**36.Which of the following sentences has the appropriate order of words to make it a meaningful sentence?**

1. They had to rush to get everything shipshape before the official opening.

2. They had to get to rush shipshape everything before the official opening.

3. Before the official opening, they had rush to get shipshape everything.

4. Before they get to shipshape the official opening everything had to rush.

**ANSWERS**

**21. 1** We have to say 'between 2 p.m. and 4 p.m.

Whenever 'and' is used, 'between' is correct preposition.

Ex. : Meet me at 5 p.m. in the evening

Meet me betwen 5 p.m. and 7 p.m.

**22. 1** i) We live within a mile of the school.

ii) He recovered from his illness quickly.

iii) We swam beneath the sea to the corel beds.

iv) I want to improve on my last exam results.

**23. 1** By the time we get there, Jaya will have left.

Note : The sentence indicates the sense of future.

All other options give past meaning.

**24. 1** After tired 'of' is correct preposition.

**25. 2** It is correct to say 'a European'. Though "E" is one of the vowels, we get consonant sound while pronouncing. So, 'an European' is wrong.

**26. 4** We have to say 'part of something'.

'is powered by solar energy' is passive form.

**27. 4** Before names of theories, we have to use definite article. At the same time before names of atomic things also definite article is to be used.

**28. 4** After 'have/has/had' always V3 form takes place.

So, we have to say 'I hae never eaten Pizza'.

**29. 1** 'concord' means agreement between the words with regard to number/ gender/ person or any other grammatical aspect.

**30.4** After neither, we have to use singular verb 'was'.

**31.4** 1) Here, 'have drowned' is wrong. It is so because they are not d.......... of action.

(2) and (3). The sentence is in past tense. So, it is wrong to use 'is/are'.

**32.2** Here only one person is intended because 'the' is not used before 'guardian'. So, singular verb 'wants' is correct. Same person is both uncle and guardian.

**33. 2** I had already met Venkatesh before he came to Hyderabad.

Note : Before earlier action 'past perfect' is to be used. Before later action 'simple past' is to be used. "meeting venkatesh' is earlier action. So, we have to say 'had met!' (Past perfect)

'coming to Hyderabad' is later action. So, we have to say 'came to Hyderabad' (Simple past)

**34. 2**; Along with 'since', we have to use present perfect continuous tense or past perfect continuous tense. The given sentence is in the past tense. It was given like this : "Sam was a wonderful guitarist'. As it is in past tense, we have to use past perfect continuous tense. Hence, we have to say 'He had been playing ever since he was a teenager'.

**35.1**; It is question on jumbled sentences, in a paragraph. By connecting those sentences in the following sequence, we can get a meaningful paragraph.

1. S1, 2. R

3. S, 4. Q

5. P, 6. S2

**36.1**; We should start the sentence with subject. So, option numbers 3 and 4 can be avoided. Out of options 1 and 2, 1 is meaningful with correct placement of phrases.



J.M.Vasu
Lecturer,
Hyderabad.



# విద్య, ఉద్యోగ సమాచారం

**పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లో**

**203 జూనియర్ టెక్నీషియన్ ట్రైనీ ఉద్యోగాలు..**

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.. దేశ వ్యాప్తంగా ఉన్న పీజీసీఐఎల్ రీజియన్ కార్యాలయాల్లో రీజినల్ రిక్రూట్‌మెంట్ స్కీం కింద 203 జూనియర్ టెక్నీషియన్ ట్రైనీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎలక్ట్రిషియన్ విభాగంలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. నార్తర్న్, ఈస్టర్న్, నార్త్-ఈస్టర్న్, సదరన్, వెస్టర్న్ రీజియన్‌లలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్, ఐటీఐ అర్హత కలిగిన వారు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ఏదైనా గుర్తింపు పొందిన టెక్నికల్ బోర్డు/ఇన్‌స్టిట్యూట్ నుంచి ఎలక్ట్రిషియన్ ట్రేడులో ఐటీఐ (ఎలక్ట్రికల్) ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే అభ్యర్థుల వయోపరిమితి డిసెంబర్ 12, 2023వ తేదీ నాటికి 27 సంవత్సరాలకు మించకుండా ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్ 12, 2023వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.200 తప్పనిసరిగా చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

రాత పరీక్ష (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడాది శిక్షణ ఉంటుంది. శిక్షణ సమయంలో ప్రతి నెల రూ.18,500 స్టైపెండ్ అందిస్తారు. శిక్షణ అనంతరం జూనియర్ టెక్నీషియన్ డబ్ల్యూ-3 హోదాలో ఉద్యోగం కల్పిస్తారు. ఈ హోదాలో నెలకు రూ.21,500 నుంచి రూ.74,000 వరకు వేతనం అందుతుంది.

**పోస్టుల వివరాలు..**

జూనియర్ టెక్నీషియన్ ట్రైనీ పోస్టులు మొత్తం 203 ఉన్నాయి. వీటిల్లో..

★ యూఆర్ కేటగిరీ పోస్టులు: 89
★ ఓబీసీ కేటగిరీ పోస్టులు: 47
★ ఎస్సీ కేటగిరీ పోస్టులు: 39
★ ఎస్టీ కేటగిరీ పోస్టులు: 10
★ ఈడబ్ల్యూఎస్ కేటగిరీ పోస్టులు: 18
★ పీహెచ్ కేటగిరీ పోస్టులు: 8
★ ఎక్స్ సర్వీస్‌మెన్ కేటగిరీ పోస్టులు: 19
★ డీఎక్స్ ఎస్ఎం కేటగిరీ పోస్టులు: 5

**ముఖ్య తేదీలు..**

★ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: డిసెంబర్ 12, 2023.
★ఆన్‌లైన్ రాత పరీక్ష తేదీ: జనవరి-2024.

**ఐడీబీఐ బ్యాంక్‌లో 2100 ఉద్యోగాలు**

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్) 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ దేశవ్యాప్తంగా ఉన్న ఐడీబీఐ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ (జేఏఎం), ఎగ్జిక్యూటివ్




సేల్స్ అండ్ ఆపరేషన్స్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం 2100 జేఏఎం/ ఎగ్జిక్యూటివ్ పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేస్తారు. డిగ్రీ అర్హత కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 22వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. డిసెంబర్ 6, 2023వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది.

**పోస్టుల వివరాలు..**

జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ (జేఏఎం), (గ్రేడ్ 'ఒ' పోస్టులు 800 వరకు ఉన్నాయి. వీటిల్లో ఎస్సీ కేటగిరీకి 120 పోస్టులు, ఎస్టీ కేటగిరీకి 60పోస్టులు, ఓబీసీ కేటగిరీకి 216పోస్టులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి 80 పోస్టులు, యూఆర్ కేటగిరీకి 324 పోస్టులు కేటాయించారు.

ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసే ఎగ్జిక్యూటివ్- సేల్స్ అండ్ ఆపరేషన్స్ (ఈఎస్ఓ) పోస్టులు 1300 వరకు ఉన్నాయి. వీటిల్లో ఎస్సీ కేటగిరీకి 200 పోస్టులు, ఎస్టీ కేటగిరీకి 86 పోస్టులు, ఓబీసీ కేటగిరీకి 326 పోస్టులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి 130 పోస్టులు, యూఆర్ కేటగిరీకి 558 పోస్టులు కేటాయించారు.

ఏదైనా డిగ్రీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నవంబర్ 1, 2023వ తేదీ నాటికి అభ్యర్థుల వయసు 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఆన్‌లైన్‌లో డిసెంబర్ 6, 2023వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో జనరల్ కేటగిరీకి చెందిన వారు రూ.1000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు కింద చెల్లించాలి. ఆన్‌లైన్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రీ రిక్రూట్‌మెంట్ మెడికల్ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ఏడాదికి రూ.6.14 లక్షల నుంచి రూ.6.50 లక్షల వరకు జీతంగా చెల్లిస్తారు. ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నెలకు రూ.29,000 నుంచి రూ.31,000 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర సమాచారం అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు..**

★ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: నవంబర్ 22, 2023.
★ఆన్‌లైన్ దరఖాస్తులు చివరి తేదీ: డిసెంబర్ 6, 2023.
★దరఖాస్తు రుసుము చెల్లించడానికి ప్రారంభ తేదీ: నవంబర్ 22, 2023.
★దరఖాస్తు రుసుము చెల్లించడానికి చివరి తేదీ: డిసెంబర్ 6, 2023.
★ఆన్‌లైన్ పరీక్ష తేదీలు.. జేఏఎం పోస్టులకు డిసెంబర్ 31, 2023 రాత పరీక్ష నిర్వహిస్తారు. ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిసెంబర్ 30, 2023 రాత పరీక్ష నిర్వహిస్తారు.

**ఎస్‌బీఐ పీవో ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల**

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖల్లో ప్రొబేషనరీ ఆఫీసర్ల నియామకాలకు సంబంధించి కంప్యూటర్ ఆధారిత ప్రిలిమ్స్ రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాలను తాజాగా ఎస్‌బీఐ విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు పొందుపరిచి ఫలితాలు తెలుసుకోవచ్చు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు మెయిన్స్ పరీక్ష రాయడానికి అర్హులు. డిసెంబర్ 5న మెయిన్స్ జరగనుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 2,000 పీవో పోస్టులను భర్తీ చేయనున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భర్తీ చేయనున్న పీవో పోస్టులను ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, మెయిన్ ఎగ్జామినేషన్, సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారనే సంగతి తెలిసిందే. అన్ని స్టేజీలు దాటి ఎంపికైన అభ్యర్థులు దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్‌బీఐ బ్రాంచుల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎంపికైన వారికి ప్రతి నెలా రూ.41,960 జీతంగా చెల్లిస్తారు.

**నీట్ యూజీ పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరణ**

నీట్ యూజీ పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరిస్తూ జాతీయ వైద్య మండలి ప్రకటన వెలువరించింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ లేదా బయో టెక్నాలజీతో పాటు అదనపు సబ్జెక్టుగా ఇంగ్లిషును కూడా చేర్చింది. అలాగే 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే నీట్-యూజీ పరీక్షకు అర్హులవుతారని జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈ మేరకు పేర్కొంది. గతంలో దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులకు కూడా ఈ నిర్ణయం వర్తిస్తుందని తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా 11, 12 తరగతుల్లో రెండేళ్లు ఇంగ్లిషుతో పాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులను క్రమం తప్పకుండా అధ్యయనం చేసి ఉండాలని ఎన్ఎంసీ పరిధిలోని అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు నోటీసులో పేర్కొంది.

**నీట్-యూజీ సిలబస్ తగ్గింపు**

నీట్-యూజీలో సిలబస్‌ను తగ్గిస్తున్నట్లు జాతీయ పరీక్ష మండలి (ఎన్‌టీఏ) స్పష్టం చేసింది. సీబీఎస్ఈ పాఠ్యాంశాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా నీట్-యూజీ పరీక్ష లోనూ సిలబస్‌ను హేతుబద్ధీకరించినట్లు వెల్లడించింది. వచ్చే ఏడాది మే 5వ తేదీన నిర్వహించే పరీక్షకు తగ్గించిన సిలబస్‌తోపాటు, సవరణ నిబంధనలు వర్తిస్తాయని ఈ ప్రకటించింది. కొత్త సిలబస్‌ను నీట్ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని విద్యార్థులు, కాలేజీలకు సూచించింది.

**ఆ హిందీ కోర్సులు డిగ్రీతో సమానం కాదు**


హిందీ విద్వాన్, మాధ్యమ, విశారద కోర్సులు డిగ్రీతో సమానం కాదని విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోని వివిధ హిందీ బోధనా సంస్థల నుంచి పూర్తిచేసిన ఈ కోర్సులు డిగ్రీతో సమానం కాదని విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజాగా దీనిపై వివరణ కోరుతూ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా విద్యాశాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

**డిసెంబర్ 7న ఎస్‌బీఐ అప్రెంటిస్ రాత పరీక్ష..**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆధ్వర్యంలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి సంబంధించి ఆన్‌లైన్ రాత పరీక్ష దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో డిసెంబర్ 7న జరగనుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలు నమోదు చేసి అధికారిక కాగా ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 6,160 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 390, తెలంగాణలో 125 ఖాళీలు ఉన్నాయి. ఆన్‌లైన్ రాత పరీక్ష, స్థానిక భాష పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన తదితర ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

## కేంద్ర సాయుధ బలగాల్లో 26,146 కానిస్టేబుల్ పోస్టులు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) వివిధ కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్/ రైఫిల్‌మ్యాన్ (గ్రౌండ్ డ్యూటీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 26,146 కానిస్టేబుల్/ రైఫిల్‌మ్యాన్ పోస్టులు భర్తీ చేస్తారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), సశస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్)లో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పోస్టులను, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), అస్సాం రైఫిల్స్ (ఏఆర్)లో రైఫిల్‌మ్యాన్ (జనరల్ డ్యూటీ) పోస్టులు భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ప్రకటన వెలువరించింది. గుర్తింపు పొందిన బోర్డు/యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ లేదా పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. పురుష అభ్యర్థుల ఎత్తు 170 సెంటీమీటర్లు, మహిళా అభ్యర్థులకు 157 సెంటీమీటర్లలకు తగ్గకుండా



ఉండాలి.

**వయోపరిమితి**

అభ్యర్థుల వయసు జనవరి 1, 2024 నాటికి 18 నుంచి 23 సంవత్సరాల మధ్య ఉండాలి. అంటే అభ్యర్థులు జనవరి 2, 2001 కంటే ముందు, జనవరి 1, 2006 తర్వాత జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్ల సడలింపు ఉంటుంది.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 31, 2023వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. మహిళలు/ ఎస్సీ/ ఎస్టీ/ మాజీ సైనిక అభ్యర్థులకు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. రాతపరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేస్తారు. ఆన్‌లైన్ పరీక్ష ఫిబ్రవరి లేదా మార్చిలో జరిగే అవకాశం ఉంది. ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే కాకుండా.. తెలుగు భాషతో సహా మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్ష జరుగుతుంది. ఎంపికైన వారికి నెలకు రూ.21,700 నుంచి రూ.69,100 వరకు జీతంగా చెల్లిస్తారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ)/రైఫిల్‌మ్యాన్ (జనరల్ డ్యూటీ) మొత్తం పోస్టులు: 26,146 పోస్టులు ఉన్నాయి. వీటిల్లో **బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) పోస్టులు:** 6,174 ( వీటిల్లో పురుషులు- 24,806, మహిళలు- 963) **సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) పోస్టులు:** 11,025 ( వీటిల్లోపురుషులు- 9,913, మహిళలు- 1,112) **సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పోస్టులు:** 3,337 పోస్టులు(వీటిల్లో పురుషులు- 3,266, మహిళలు- 71)

**సశస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ) పోస్టులు:** 635 పోస్టులు (వీటిల్లో పురుషులు- 593, మహిళలు- 42)

**ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) పోస్టులు:** 3,189 పోస్టులు (వీటిల్లో పురుషులు- 2,694, మహిళలు- 495)

**అస్సాం రైఫిల్స్ (ఏఆర్) పోస్టులు:** 1,490 ( వీటిల్లోపురుషులు- 1,448బీ మహిళలు- 42)

**సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్) పోస్టులు:** 296 ( వీటిల్లోపురుషులు- 222, మహిళలు- 74)

**ముఖ్యమైన తేదీలు..**

**ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** డిసెంబర్ 31, 2023
**ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు చివరి తేదీ:** జనవరి 1, 2024.
**దరఖాస్తు సవరణ తేదీలు:** జనవరి 4, 5, 6, 2024
**కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి- మార్చి 2024

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**144.జాతీయ పంటల భీమా పథకం (ఎన్ఏఐఎస్) ఎ.పి.లో ప్రారంభించిన సంవత్సరం**
ఎ. 2006 బి. 2008
సి. 2007 డి. 2005

**145.కబీజ్-ఎ-ఖాదిమ్ అంటే**
ఎ. ఇనాందారు బి. కౌలుదారు
సి. భూ యజమాని డి. జాగీర్‌దారు

**146.ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి నివేదికను రూపొందించేది?**
ఎ. సామాజిక శాఖ బి. రెవిన్యూశాఖ
సి. ఆర్థిక శాఖ డి. గణాంక శాఖ

**147.భారతదేశంలో మొదటి జనాభా లెక్కలను ఎపుడు ప్రారంభించారు?**
ఎ. 1891 బి. 1872
సి. 1881 డి. 1892

**148.జనాభా పరిణామ సిద్ధాంతం ప్రకారం జనాభా విస్ఫోటకం ఏ దశలో సంభవిస్తుంది?**
ఎ. 4వ దశ బి. 3వ దశ
సి. 1వ దశ డి. 2వ దశ

**149.కోలిన్ క్లార్క్ అభిప్రాయం ప్రకారం క్రింది అంశాలలో ఏది సరైనది?**
ఎ. వ్యవసాయరంగంలో తక్కువ శ్రామికులుంటే తలసరి ఆదాయం తక్కువ
బి. తృతీయ రంగంలో అధిక శ్రామికులుంటే తలసరి ఆదాయం తక్కువ.
సి. వ్యవసాయ రంగంలో అధిక శ్రామికులుంటే తలసరి ఆదాయం తక్కువ
డి. ద్వితీయ రంగంలో అధిక శ్రామికులుంటే తలసరి ఆదాయం తక్కువ

**150.ప్రపంచ దేశాలలో ప్రాంతీయ అసమానతలు గుర్తించడానికి కొలమానాలను ఉపయోగించిన ఆర్థికవేత్త**
ఎ. సైమన్ కుజ్‌నెట్స్ బి. ఫ్రీడ్‌మన్ అలన్సో
సి. షిరాసే డి. శామ్యూల్ సన్

**151.మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో అధిక నిధులు దేనికి కేటాయించారు?**
ఎ. నీటిపారుదల బి. వ్యవసాయం
సి. విద్యుత్ డి. పరిశ్రమలు

**152.పరిశ్రమల స్థాపన అనుమతుల కొరకు సింగిల్ విండో పద్ధతిని ప్రారంభించిన సంవత్సరం**
ఎ. 2006 బి. 2002
సి. 2004 డి. 1998

**153.సురక్ష భీమా పథకంను నిర్వహిస్తున్న సంస్థ**
ఎ. పోస్టల్ శాఖ బి. ఎల్ఐసి
సి. యస్‌బిఐ డి. జిఐసి

**154.ఏ ప్రణాళికా కాలంలో భారతదేశంలో ఆహార కొరత ఏర్పడి విదేశాల నుండి ఆహారధాన్యాలను దిగుమతి చేసారు?**
ఎ. 2వ ప్రణాళిక బి. 4వ ప్రణాళిక
సి. 3వ ప్రణాళిక డి. 5వ ప్రణాళిక

**155.దేశ ఆర్థికాభివృద్ధి ప్రాథమిక దశలో ఎలా ఉంటుంది?**
ఎ. జనన మరణాల రేటు అల్పం
బి. జననాల రేటు తక్కువ, మరణాల రేటు ఎక్కువ
సి. జననాల రేటు అధికం, మరణాల రేటు తక్కువ
డి. జనన మరణాల రేటు అధికం

**156.అసంపూర్ణ మార్కెట్ భావనను ప్రవేశపెట్టిన ఆర్థిక నిపుణులు**
ఎ. క్రిస్టియన్ బి. హేనన్
సి. మార్షల్ డి. జోన్ రాబిన్‌సన్

**157.వ్యవసాయ మధ్యకాలిక పరపతి చెల్లింపుకు కాలవ్యవధి ఎంత?**
ఎ. 15నెలల నుండి 5 సంవత్సరాలు
బి. 15 నెలల నుండి 2 సంవత్సరాలు
సి. 18 నెలల నుండి 2 సంవత్సరాలు
డి. 15 నెలల నుండి 4 సంవత్సరాలు

**158.నిర్మల్ గ్రామ పురస్కార్ పథకం ఉద్దేశ్యం**
ఎ. గ్రామ పారిశుద్ధ్యం
బి. వ్యవసాయాభివృద్ధి సి. వ్యవసాయ పరపతి
డి. గ్రామీణాభివృద్ధి

**159 క్రింది వానిలో డిమాండు ప్రేరిత అంశం కానిది**
ఎ. ఉత్పత్తి పెరగడం బి. జనాభా పెరుగుదల
సి. ఉత్పత్తి కారకాల వ్యయంలో పెరుగుదల
డి. ప్రజల ఆదాయం పెరగడం

**160.క్షామ పీడిత ప్రాంతాల రైతు ప్రయోజనానికి గ్రామీణ పనుల పథకంను ప్రారంభించిన సంవత్సరం**
ఎ. 1972-73 బి. 1970-71
సి. 1968-69 డి. 1971-72

**161.మాచ్‌ఖండ్ ప్రాజెక్టును ఏ రాష్ట్రం సహాయంతో నిర్మించారు?**
ఎ. కర్ణాటక బి. మధ్యప్రదేశ్
సి. చత్తీస్‌ఘడ్ డి. ఒరిస్సా




# ప్రాక్టీస్ ప్రశ్నలు

**162.భారతదేశంలో అధిక విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న అడవులు**
ఎ. ఉష్ణమండల ఆర్ద్ర ఆకురాల్చే అడవులు
బి. ఉష్ణమండల ఆర్ద్రసతత హరితారణ్యాలు
సి. పర్వతీయ ఆర్ద్ర సమశీతోష్ణ అడవులు
డి. ఉప అయిన రేఖ శుష్క-సతత హరితారణ్యాలు

**163.మానవ వనరుల అభివృద్ధికి తొలిసారిగా ప్రాధాన్యత ఇచ్చిన ప్రణాళిక**
ఎ. 5వ ప్రణాళిక బి. 7వ ప్రణాళిక
సి. 8వ ప్రణాళిక డి. 6వ ప్రణాళిక

**164.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం**
ఎ. 2009 బి. 2002
సి. 2005 డి. 2007

**165.దేశవ్యాప్తంగా ఆహారధాన్యాలకు మద్దతు ధరల విధానం ప్రకటించడం ఎప్పుడు ప్రారంభమయింది?**
ఎ. 1964 బి. 1963
సి. 1960 డి. 1962

**166.కేంద్ర పొగాకు పరిశోధనా కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. బిక్కవోలు బి. రాజమండ్రి
సి. చీరాల డి. హైదరాబాదు

**167.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనియత విద్య ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభించారు?**
ఎ. నిరంతర ప్రణాళిక (1982)
బి. నిరంతర ప్రణాళిక (1980)
సి. నిరంతర ప్రణాళిక (1978)
డి. నిరంతర ప్రణాళిక (1979)

**168.జాతీయ స్థాయిలో 5వ ప్రణాళిక రూపకర్త**
ఎ. డి.పి. ధర్ బి. లక్డావాలా
సి. మహాలనోబిస్ డి. డి.ఆర్. గాడ్గిల్

**169.బోల్ట్ ప్లాన్ గా ఏ ప్రణాళికను భావిస్తారు?**
ఎ.1 బి. 2 సి. 3 డి. 4

**170.అతి తక్కువ వృద్ధిరేటు సాధించిన ప్రణాళిక**
ఎ. 3వ ప్రణాళిక బి. 2వ ప్రణాళిక
సి. 4వ ప్రణాళిక డి. 5వ ప్రణాళిక

**171.రాష్ట్ర ప్రణాళికలకు నిధులు ఏమార్గం ద్వారా సమకూర్చుదు**
ఎ. ప్రపంచ బ్యాంకు ఋణం
బి. రాష్ట్ర ప్రభుత్వం ఋణాల ద్వారా సమకూర్చుకునే నిధులు
సి. కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయం
డి. రాష్ట్ర ప్రభుత్వ సొంత బడ్జెట్ వనరులు

**172.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కిసాన్ స్థాపించిన సంస్థ ఏది?**
ఎ. IFFCO బి. NABARD
సి. FACTCO డి. CRIBCO

**173.భూ భారతి పథకం ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ. 2007 అక్టోబరు 2
బి. 2006 సెప్టెంబరు 1
సి. 2006 నవంబరు 1
డి. 2007 ఆగష్టు 15

**174.మిశ్ర దాతు నిగమ్‌ను ఎప్పుడు స్థాపించారు?**
ఎ. 1982 బి. 1992
సి. 1980 డి. 1975

**175.స్టేట్ ఫైనాన్స్ యాక్ట్‌ను ఎప్పుడు ఏర్పాటు చేసారు?**
ఎ. 1960 బి. 1951
సి. 1956 డి. 1948

**176.వైద్యనాథన్ కమిటి సిఫార్సులు అమలుచేసిన మొదటి రాష్ట్రం**
ఎ. తమిళనాడు బి. గుజరాత్
సి. రాజస్తాన్ డి. ఆంధ్రప్రదేశ్

**177.కెయిర్న్ ఎనర్జీ ఆధీనంలో గల ఎగుమతులు, దిగుమతుల కొరకు గల ఓడరేవు ఏది?**
ఎ. క్రిష్ణపట్నం బి. రంగావరం
సి. రవ్వ డి. వాడరేవు

**178.ఉత్తమ చేనేత కార్మికుడికి కేంద్రప్రభుత్వం అందించు అవార్డు ఏది?**
ఎ. సంత్ కబీర్ బి. సంత్ నానాజీ
సి. సంత్ రాందేవ్ డి. సరత్ చంద్రపతి

**179.భారత రిజర్వు బ్యాంకు, నగదు నిల్వల నిష్పత్తిలో పెరుగుదలను ప్రకటించడం అంటే ఏమిటి?**
ఎ. ఋణాలివ్వటానికి వాణిజ్య బ్యాంకుల దగ్గర ద్రవ్యం ఎక్కువగా ఉంటుంది.
బి. ఋణాలివ్వటానికి కేంద్రప్రభుత్వం దగ్గర ద్రవ్యం తక్కువగా ఉంటుంది.
సి. ఋణాలివ్వటానికి రిజర్వు బ్యాంకు దగ్గర ద్రవ్యం తక్కువగా ఉంటుంది.
డి. ఋణాలివ్వటానికి వాణిజ్య బ్యాంకుల దగ్గర ద్రవ్యం తక్కువగా ఉంటుంది.

**180.మొదటి ప్రణాళికలో విద్యుత్ రంగానికి కేటాయించినది**
ఎ. 37 కోట్లు బి. 42కోట్లు
సి. 49 కోట్లు డి. 28 కోట్లు

**181.మొదటి ఆర్థిక సంఘం అధ్యక్షుడు ?**
ఎ. బిమల్ జలాన్ బి. కె.సి. నియోగి
సి. ఎమ్.ఎమ్.ఖుస్రో. కె.సి. పంత్

**182.భారతదేశంలో మానవాభివృద్ధి సూచీలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం**
ఎ. మహారాష్ట్ర బి. గుజరాత్
సి. కేరళ డి. ఆంధ్రప్రదేశ్

**183.భారతదేశంలో ఎక్సైజ్ సుంకమును ప్రవేశపెట్టినది?**
ఎ. 1924 బి. 1914
సి. 1894 డి. 1904

**184.హర్షమన్ వృద్ధి సిద్ధాంతం .......... దేశాలు ఆచరించదగినది**
ఎ. పేద దేశాలు బి. పారిశ్రామిక దేశాలు
సి. అభివృద్ధి చెందిన దేశాలు డి. పైవన్నీ

**185.9వ ప్రణాళికలో జిడిపి వృద్ధిరేటు ఎంత శాతం?**
ఎ. 6.3% బి. 4.5%
సి. 3.6% డి. 5.4%

